# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

07 ఆదివారం, మార్చి 2024 పేజీలు: 08


## శాంతియుతమైన వాతావరణంలో ఎన్నికలకు కృషి

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



రాయచోటి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లాలో శాంతియుతమైన వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిష్పక్షపాత ఎన్నికలకు కృషి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, జిల్లా ఎస్పీ కృష్ణారావు, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ లు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఓటరు జాబితాకు సంబంధించిన ఫామ్స్ పరిష్కారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, నియమావళిని అతిక్రమించిన వారిపై తీసుకున్న చర్యలు, సి విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్, తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు పై గ్రీవెన్స్ కమిటీ ద్వారా తీసుకున్న చర్యలపై జిల్లా ఎన్నికల అధికారులతో, అలాగే అంతర రాష్ట్ర, జిల్లా చెక్పోస్టుల వద్ద తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు ఇతర వస్తువులు, ఎలక్షన్స్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం అమలలో పట్టుబడిన నగదు, మద్యం, గంజాయి, వస్తువులు, మోడల్ కోడ్

2లో

## వైయస్ వివేకానంద రెడ్డిని చంపిన వారిని జగన్ కాపాడు తున్నారు



### హంతకులకే మళ్లీ ఎంపీ టికెట్
### న్యాయం కోసం పోరాడుతున్న ఎం.పి.గా నన్ను ఆశీర్వదించండి
### కడపలో వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు

కడప ప్రతినిధి, మేజర్ న్యూస్: వైఎస్ వివేకానందరెడ్డి రెడ్డిని చంపిన వారిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కాపాడు తున్నారని కాంగ్రెస్ పార్టీ ఏపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ కడపలో సంచలన వ్యాఖ్యలు చేశారు శనివారం ఆమె కడప నగర పర్యటన సందర్భంగా ఆమె పలు ప్రాంతాల్లో బహిరంగ సభల్లో మాట్లాడారు వివేకానందరెడ్డి రెడ్డిని చంపినట్లు సాక్ష్యాధారాలు ఉన్న కేసులో ఎలాంటి పురోగతి లేదన్నారు అవినాష్ రెడ్డి హంతకుడని తెలిసిన మళ్లీ ఆయనకే ఎం పి టిక్కెట్ ఇవ్వడం విడ్డూరమన్నారు హంతకులను చట్టసభలకు పంపొద్దని ఆమె ప్రజలను కోరారు కడప ప్రజలు వివేచనా పరులు కాదా అన్నది తేలాల్సిన సమయం ఈ ఎన్నికలని చెప్పారు హత్య జరిగి ఇల్లంతా రక్తం తో తడిసి ఉంటే హార్ట్ ఎటాక్ అని చెప్పింది సాక్షి టీవీ కాదా అని ప్రశ్నించారు హంతకులను కాపాడుతున్నది నిజం కాదా అని దీనికి జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు న్యాయం కోసం పోరాడేందుకు తాను కడప ఎంపీ గా పోటీ చేస్తున్నాని చెప్పారుదేశ భవిష్యత్తు బాగుండాలంటే బిజెపిని ఓడించి, జాతీయ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాల్సిన చారిత్రక అవసరం

2లో

## చావో రేవో తెల్చుకునే
# సమయం ఆసన్నమైంది..

- ◆నన్ను నమ్మి నాపై నమ్మకం ఉంచిన వ్యక్తి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి
- ◆రాష్ట్రంలో దొంగలు కూనీకోరులు, రౌడీలు, రాజ్యమేలుతున్న పరిస్థితి
- ◆భూముల విలువను పెంచుకోవడానికి జిల్లా చేసిన ఘనుడు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి
- ◆వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికే పరిమితమైన వైసీపీ నాయకుల ఎన్నికల ప్రచారం
- ◆ఎల్లవేళలా మైనారిటీలకు అండగా నిలుస్తా
- ◆టిడిపి,జనసేన,బిజెపి, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు
- ◆టిడిపి రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మడిపల్లి రాంప్రసాద్ రెడ్డి

2 లో

రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్: చావో రేవో తెల్చుకునే సమయం ఆసన్నమైందని అందరూ ఏకమై రాబోవు ఎన్నికలలో ఎన్‌డిఎ కూటమిని గెలిపించే దిశగా అడుగులు వేయాలని తెలుగుదేశం పార్టీ రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈరోజు చిత్తూరు రింగ్ రోడ్డు సమీపంలో గల అభి కన్వెన్షనల్ వేదికగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి రాజంపేట పార్లమెంటరీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన గ్రామ, మండల, నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ఆత్మీయులు,పార్టీ అనుభంద కమిటీ సభ్యులతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి నాపై నమ్మకం ఉంచి నాకు అసెంబ్లీ టికెట్లు కేటాయించిన మొట్టమొదటి వ్యక్తి మాజీ ముఖ్యమంత్రివర్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర అన్ని విధాల అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే బిజెపితో టిడిపి కలిస్తే తన పైనున్న కేసుల విషయమై జైలుకు పంపుతారన్న భయంతో బిజెపితో జగన్మోహన్ రెడ్డి కలిశారంటూ ఆయన ఎద్దేవా చేశారు.



# ఆత్మీయులతో పంతగాని

### భవిష్యత్ కార్యాచరణ పై చర్చ - మీ మాటే మా బాట అంటున్న ఆత్మీయులు

రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తన భవిష్యత్ కార్యాచరణ పై తన ఆత్మీయులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో రైల్వే కోడూరు నుండి టిడిపికి కాకుండా జనసేన అభ్యర్థి టికెట్ కేటాయించడంతో కొంతకాలంగా మౌనంగా ఉన్న ఆయన ఆత్మీయులతో సమావేశాలు నిర్వహిస్తూ కార్యాచరణ రూపొందిస్తున్నారు. శనివారం నాడు రైల్వేకోడూరు మండలం బుడుగుంటపల్లి లో ఆత్మీయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆత్మీయులతో సమావేశం నిర్వహించి పలువురు అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పంతగాని మాట్లాడుతూ ఆత్మీయులు, అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు సూచనలు సలహాల మేరకే ముందుకు వెళ్తానని, ఎట్టి పరిస్థితుల్లోనూ కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేదే లేదని, గౌరవంగానే రాజకీయాలు చేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన



తెలియజేశారు. కార్యకర్తల కోసం తపన పడే పార్టీ టిడిపి అని, అందులో ఒక కార్యకర్తగా తాను కూడా తనను నమ్ముకున్న వారికి గౌరవం అందించాల్సిన బాధ్యత ఉందని,

మిగతా 2 లో

## నేటి నుండి కూటమి అభ్యర్థి
# ప్రచారం షురూ..!

### చిట్వేల్ మండలం నుండి ప్రారంభం
### హాజరుకానున్న టిడిపి బిజెపి జనసేన నాయకులు.

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: నేటి నుండి చిట్వేలు మండలం రాజుగుంట నుండి రైల్వే కోడూరు నియోజకవర్గ ఓటమి అభ్యర్థి ప్రచారం షురూ కానుంది. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుండి గడప గడప ప్రచా రంతో కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ విజయం కోసం టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు ప్రచారం ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు టిడిపి ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ కలసికట్టుగా పనిచేసి వైసీపీని రైల్వే కోడూరులో ఓడించాలని, రైల్వే కోడూరు అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడాలని,

మిగతా 2 లో

# ఆత్మీయులతో పంతగాని

మొదటిపేజీ తరువాయి



అందుకే అందరితో చర్చించి సరైన నిర్ణయం తీసుకుంటానని ఆయన తెలియజేసారు. ఈ సందర్భంగా సమావేశంలో అనేకమంది కార్య కర్తలు, ఆత్మీయులు మీ మాటే మా బాట అని, తప్పనిసరిగా గౌరవం ఎక్కడ ఉంటే అక్కడే మద్దతు తెలుపుతామని తెలియజేశారు.

# ప్రచారం షురూ..!

మొదటిపేజీ తరువాయి

అందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, ముందుగా చిట్వేలు మండలం నుంచి ప్రచారం ప్రారంభిస్తున్నామని, అందుకు ప్రతి ఒక్కరు మద్దతు అందించాలని, పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరై ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రైల్వే కోడూరు కు మంచి జరగాలంటే తప్పనిసరిగా కూటమి అభ్యర్థి విజయం సాధించాలని ఆయన చూపించారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ దగ్గరుండి నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే భారీ ఎత్తున ప్రచారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## శాంతియుతమైన వాతావరణంలో ఎన్నికలకు కృషి

మొదటిపేజీ తరువాయి

ఎన్ఫోర్స్ మెంట్ స్టేటస్, ప్రివెంటివ్ యాక్షన్స్, అవసరమైన భద్రతా బలగాల సంఖ్య, ఎక్స్ సర్వీస్ మెన్, ఎక్సైజ్, ఫారెస్ట్, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ఇతరుల అందుబాటు తదితర అంశాలలో జిల్లా ఎస్పీలతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ సమీపిస్తున్నందున ఎన్నికల సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ 15వ తేదీ లోపు పెండింగ్ ఫామ్స్ ను పరిష్కరించాలన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో పటిష్టంగా అమలు పరచాలని, సి విజిల్ ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగును మరొకసారి పరిశీలించి పక్కాగా నివేదిక రూపొందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపాల్సిన నివేదికలను ఎలాంటి పొరపాట్లు లేకుండా పక్కాగా రూపొందించి ప్రతిరోజు క్రమం తప్పకుండా పంపించాలని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నగదు, బంగారు, వెండి, మద్యం, గంజాయి, వస్తువుల రవాణాలపై డేగ కన్నుతో పరిశీలన చేస్తున్నామని... ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎవ్వరు అతిక్రమించకూడదని తెలిపారు. జిల్లావ్యాప్తంగా మరియు రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో నిఘాను పటిష్టవంతం చేశామన్నారు. ఎవరైనా తమ పరిధి దాటి ఉల్లంఘనకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన విధంగా కట్టుదిట్టమైన భద్రత కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్, డిఆర్ఓ సత్యనారాయణరావు, జిల్లా నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చావో రేవో తెల్చుకునే సమయం ఆసన్నమైంది

మొదటిపేజీ తరువాయి



ఒకవైపు సంక్షేమం పేరుతో పథకాలు ఇస్తూ మరోవైపు నిత్యావసర సరుకులు, రవాణా, చమురు, విద్యుత్ సుంకాలను భారీగా పెంచి ప్రజలను నిలువుగా ముంచిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని విధాల వెనుకబడిన ప్రాంతం ఏదైనా ఉంది అంటే అది రాయచోటి నియోజకవర్గం అని ఇటువంటి ప్రాంతానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న శ్రీకాంత్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. దొంగలు, కూనీకోరులు, రౌడీలు రాజ్యమేలుతున్న పరిస్థితుల్లో ప్రస్తుతం రాష్ట్రంలో కనిపిస్తున్నాయన్న ఆయన నియోజకవర్గం చుట్టూ తనకున్న వేల ఎకరాల భూముల విలువలు పెంచుకోవడానికి స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి రాయచోటి జిల్లా చేశారని విమర్శించారు. టిడిపి ప్రచారానికి వెళితే స్వచ్ఛం దంగా వేలాది మంది ప్రజలు హారతులు పడుతున్నారని అన్న రాంప్రసాద్ రెడ్డి వైసిపి నాయకుల ఎన్నికల ప్రచారం వాలంటీర్లు సచివాలయ సిబ్బందికే పరిమితమైందన్నారు. టిడిపి జనసేన బిజెపి కార్యకర్తల జోలికి వస్తే సహించ చేది లేదన్నారు. ఎల్లవేళలా నియోజకవర్గ మైనార్టీలకు అండగా నిలుస్తానని వారి సమస్యల పరిష్కారానికై ఏ సమయంలో అయినా ముందు ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

మొదటిపేజీ తరువాయి



ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ ఏపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. శనివారం కడప నగర పర్యటన సందర్భంగా ఆమె పలు ప్రాంతాల్లో బహిరంగ సభల్లో మాట్లాడారు ముందుగా పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో షర్మిల మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యమని చెప్పారు. కేంద్రంలో బీజేపీ దిగిపోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని అయితే దళిత, బడుగు, బలహీన వర్గాలు , మైనారిటీ లకే కాకుండా అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని చెప్పారు. నాన్న వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండగా అనేక ప్రాజెక్టులు, పేదలకు ఇందిరమ్మ గృహాలు, సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. రాముడు లాంటి వైఎస్సార్‌కు చిన్నాన్న వివేకానందరెడ్డి రెడ్డి లక్ష్మణుడుగా ఉండేవారని అన్నారు గత 5 సంవత్సరాల క్రితమే చిన్నాన్న వివేకానంద రెడ్డి తనను కడప ఎంపీగా పోటీ చేయాలని ప్రోత్సహించారని చెప్పారు. అంటే భవిష్యత్తులో ఇలా జరుగుతుందని బహుషా ఆయన ఊహించి ఉంటారని వ్యాఖ్యానించారు రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని ఆరోపించారు ఎక్కడ ప్రాజెక్టులు అక్కడే నిలచి పోయాయని, సరైన రోడ్లు వేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు వైఎస్సార్ కలలు నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థులను గెలిపించాలని ఆమె కోరారు కడపలో గతంలో వైఎస్సార్ చేసిన అభి వృద్ధి కనిపిస్తుందే తప్ప జగనన్న చేసిన అభివృద్ధి ఎక్కడా కనిపించలేదని విమర్శించారు కడపతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తనతో పాటు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ నజీర్ అహ్మద్, సీనియర్ నాయకుడు సయ్యద్ సలావుద్దీన్, షేక్ సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నోరు అదుపులో పెట్టుకోవాలి

ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ చింతకుంట పుల్లయ్య



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: ప్రతి పక్ష నేత, తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని రాష్ట్ర ఆర్య వైశ్య వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చింతకుంట పుల్లయ్య హితవు పలికారు కిరాణా షాపుల్లో గంజాయి అమ్ముతున్నారంటూ గత శుక్రవారం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై పుల్లయ్య తీవ్రంగా స్పందించారు గత 40 ఏళ్ళుగా రాజకీయాల్లో ఉన్న చంద్రబాబు ఇలాంటి చేయడం దుర్మార్గమన్నారు ఈ వ్యాఖ్యలు ఆర్య వైశ్యుల మనోభావాలను దెబ్బ తీయడమే అవుతుందని మండిపడ్డారు రైతు విత్తనం చల్లడం నుంచి పంటలను ప్రజలకు చేర్చే వరకు వైశ్యులు తమ కిరాణా షాపుల ద్వారా ముఖ్య పాత్ర వహిస్తున్నారని చెప్పారు రైతు శ్రమకు తగిన గౌరవం ఇస్తూ ప్రజలకు సమంజసమైన ధరలకు వస్తువులను అందిస్తున్న వ్యాపార వర్గ ప్రముఖులైన తమ ఆర్యవైశ్యులను ఇలా చులకనగా మాట్లాడటం పద్దతి కాదన్నారు. పూర్వం నుంచి కిరాణా షాపులకు అనుబంధంగా అన్ని రంగాల వారు జీవనోపాధి పొందుతున్నారనే సత్యాన్ని తెలుసుకోవాలని విమర్శించారు నిజాయితీతో కూడిన వ్యాపారులు పన్నుల చెల్లింపుతో సమాజం ఆర్థికంగా బలపడడానికి తమ వైశ్యులు ఎంతో సహకరిస్తున్నామనే విషయాన్ని గమనించాలన్నారు శాంతి కాముకులైన తమ వైశ్యులు ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉంటారని అలాంటి తమ వర్గం పై అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు ఇలా ఆర్య వైశ్యుల మనోభావాలు, ఆత్మాభిమానం దెబ్బ తినేలా మాట్లాడం మంచి పద్ధతి కాదన్నారు చంద్రబాబు వెంటనే తమ వర్గం పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేక పోతే స్థానిక టిడిపి కార్యాలయాల వద్ద నిరసన చేపడతామని హెచ్చరించారు.

## కార్పొరేట్ పాఠశాలలను తనిఖీ చేయాలి

పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి శ్రీనాద్ యాదవ్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఉమ్మడి జిల్లాలో కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఆయా పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడియస్‌యు) జిల్లా కార్యదర్శి జి. శ్రీనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి రాఘవరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కడప నగరం, ప్రొద్దుటూరు, రాయచోటి, మదనపల్లె,రాజంపేట ప్రాంతాలలోని కార్పొరేట్ నారాయణ, శ్రీ చైతన్య, భాష్యం, పాఠశాలలో అక్రమ అడ్మిషన్లు ద్వారా విద్యార్థులను చేర్చుకుంటున్నారని అన్నారు, ప్రస్తుతం విద్యార్థి అడ్మిషన్ పొందుతే రాయితీ ఉంటందని చెబుతున్నారని జూన్ నెలలో చేరితే మరో రకంగా ఫీజులు ఉంటాయని ఇలా విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసగిస్తూ పిఆర్వోల చేత ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఆయా కార్పొరేట్ పాఠశాలల యాజ మాన్యాలు అక్రమ అడ్మిన్స్ చేయడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడు తుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోని ఆకస్మిక తనిఖీ చేయాలని ఆ వినతి పత్రంలో తెలిపారు ఇందులో పిడిఎస్‌యు నగర నాయకులు మనోజ్, విగ్నేష్ పాల్గొన్నారు.

## పిచ్చికుక్క దాడిలో చిన్నారులకు గాయాలు

ఖాజీపేట మేజర్‌న్యూస్: మండల కేంద్రం అయిన ఖాజీపేట పంచాయతీలో శనివారం ఉదయం పిచ్చికుక్క దాడిలో ముగ్గురు చిన్నారులు తీవ్ర గాయాల పాలయ్యారు. వివరాల ప్రకారం ఖాజీపేట మేజర్ పంచాయతీ ముస్లిం కాలనీలో ఆడుకుంటున్న పిల్లలపై పిచ్చికుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. వెంటనే వారి తల్లిదండ్రులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గ్రామంలో పిచ్చి కుక్కలు తిరుగుతున్నాయని వాటిని కాలనీ నుంచి దూరంగా తరిమినా అవి మళ్లీ ఇక్కడికి వస్తున్నాయని వాపోయారు. ఈనెల చివర నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు ఇస్తే పిల్లలు ఇళ్ల దగ్గరే ఉంటూ పెద్దలను యేమార్చి బయటకు వెళ్లి ఆడుకుంటూ ఉంటారని ఆ సమయంలో పిచ్చి కుక్కలు దాడి చేస్తే మా పిల్లల పరిస్థితి మా పరిస్థితి ఏంటని కాలనీవాసులు ప్రశ్నించారు. దయచేసి మా కాలనీలో తిరుగుతున్న పిచ్చి కుక్కలను బంధించి దూరంగా వదిలి మమ్మలను మా పిల్లలను కాపాడాలని అధికారులను కోరుకుంటున్నట్లు కాలనీవాసులు తెలిపారు.

## పీలేరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రికెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభం



పీలేరు మేజర్ న్యూస్ : స్థానిక చిత్తూరు జాతీయ రహదారిపై ఉన్న శ్రీ భువన విద్యాలయం నందు పీలేరు ఇన్ని ట్యూట్ ఆఫ్ క్రికెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభమైంది. శ్రీ భువన విద్యాలయం ప్రిన్సిపాల్ గుణ లక్ష్మి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తమ పాటశాల ఆవరణంలో క్రికెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. క్రికెట్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు నాగరాజ, శ్రీధర్, లాలా మాట్లాడుతూ పీలేరు నందు ప్రొఫెషనల్ కోచ్ లతో, అత్యుత్తమ సౌకర్యాలతో, క్రికెట్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, పీలేరు ప్రాంత క్రీడా కారులను రాష్ట్ర, జాతీయ స్థాయి లో పాల్గొనేలా తర్ఫీదు ఇవ్వడం తమ ప్రత్యేకత అని అన్నారు. ఈ క్యాంప్ ఉదయం 6.30 నుండి 8 గంటల వరకు, సాయంత్రం 4.30 నుండి 6.30 వరకు జరుగుతుందని తెలిపారు. తమకు శ్రీ భువన విద్యాలయం మైదానాన్ని అందించిన విద్యాలయం చైర్మన్ ఉమా రమాదేవి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భరత్, షాహెద్, బాను పీడీచంద్రమౌళి, కిషోర్,నరేష్, నరేంద్ర, ప్రదీప్, క్రీడాకారులు పాల్గొన్నారు. కోచింగ్ రిజిస్ట్రేషన్ తదితర వివరాల కొరకు 7670933499 సంప్రదించాలని తెలిపారు.

## ఇద్దరు వాలంటీర్లు రాజీనామా

చెన్నూరు మేజర్ న్యూస్: మండలంలోని చెన్నూరు రెండవ గ్రామ సచివాలయానికి చెందిన ఇద్దరు వాలంటీర్లు అనారోగ్య రీత్యా శనివారం రాజీనామా చేసినట్లు వారి రాజీనామాను ఆమోదించినట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించిన నిబంధనలు వాలంటీర్లు అందరూ తప్పక పాటించాలని సూచించారు. లేనిపక్షంలో చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## అభివృద్ధికి ఓటేయండి వైయస్ఆర్సీపీని గెలిపించండి

### ప్రజాదీవెన కార్యక్రమంలో ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి

గోపవరం మేజర్ న్యూస్: బద్వేలు నియోజకవర్గం పరిధిలోని గోపవరం మండలం రాచయపేట గ్రామంలో ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణ రెడ్డి "ప్రజాదీవెన" కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి గడప గడపకూ వెళ్లి ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసి వారి అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి సుధమ్మ ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరాను ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ మండల ప్రజా ప్రతి నిధులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక మన ఇంటి దగ్గరకే సంక్షేమ పథకాలు అందేలా సచివా లయ, వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటుచేశారు దీని వల్ల లంచాలకు తావు లేకుండా గంటల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా పోయింది కానీ పెత్తందార్ల పక్షాన నిలిచే చంద్రబాబు అధికారంలోకి వస్తే ఈరెండు వ్యవస్థలను రద్దు చేస్తారని తెలియజేస్తున్నాను. మీకు ఏ సమస్య వచ్చినా ఎప్పుడూ అండగా ఉండే నేను భవిష్యత్తు లోనూ మరింత అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జున్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సిద్దు వెంకట సుబ్బారెడ్డి, సింగల్ విండో చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, గాజులపల్లి హరి కృష్ణరెడ్డి, సర్పంచ్ నాగేంద్ర,శ్రీనాథ్, రమణారెడ్డి, జేసీ కన్వీనర్ పుల్లయ్య, సాంబశివారెడ్డి,రవి చంద్రారెడ్డి, మల్లీ, తిరుపాలు, వెంకటేష్, సుందరరామిరెడ్డి, మహేష్, వైయ స్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంలో చేరికలు నాటకం : ఎంపిపి శేఖర్ యాదవ్



ప్రొద్దుటూరు,మేజర్ న్యూస్: ఒక్క వైఎస్ఆర్ సీపీ కార్యకర్త కూడా తెలుగుదేశం పార్టీ లో చేరలేదు. కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి పెయిడ్ ఆర్టిస్టులతో ప్రచారం చేసుకుంటున్నారని ప్రొద్దుటూరు మండలా ధ్యక్షుడు శేఖర్‌యాదవ్ అన్నారు. సోములవారి పల్లె పంచాయతీలో వైఎస్ఆర్ సిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారుని ప్రొద్దుటూరు పెద్దాయన వరదరాజుల రెడ్డి సమక్షంలో పెయిడ్ ఆర్టిస్టులతో కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి నాటకం ఆడారు అన్నారు. 2021లో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా తనకు ఆస్తులు ఏమీ లేవు అని... తన అన్న కుమారుడు ఆస్తులు చూపించిన నీవు 2024 ఎన్నికల్లో వంద కోట్లు ఖర్చు పెడతానని, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని అధిష్ఠానాన్ని కోరిన సంగతి తెలిసిందే కదా.... 2021 ఏ ఆస్తులు లేవు అన్న నీవు 2023 నాటికి వందకోట్లు ఎలా సంపాదించారు అని ప్రశ్నించారు.

కొత్తపల్లి గ్రామ పంచాయతీలో భూదం దాలు చేసింది నీవు కాదా అని ప్రశ్నించారు., ఎవరు లేఅవుట్ వేసినా, వ్యాపారం చేసు కోవాలన్నా నీకు మామూళ్లు ఇవ్వాల్సిందే అని బలవంతపు వసూళ్లు చేపట్ట డం నిజం కాదా అన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఫోటోలతో సర్పంచ్‌గా గెలిచి, ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కి అమ్ముడు పోయి వారినే విమర్శించే స్థాయి నీకుందా అని ప్రశ్నించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ రమ ణయ్య, సెల్ సుబ్బయ్య పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

### పార్లమెంట్ అభ్యర్థి మిధున్ రెడ్డి ఎమ్మెల్యే ఆకేపాటి





సుండుపల్లి మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్లో మళ్లీ సంక్షేమ రాజ్యం కొనసాగాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్ రెడ్డి తెలిపారు. రాజంపేట నియోజవర్గం సుండుపల్లె మండల ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో వారు సుండుపల్లె మండలంలోని నడుం తుర్కపల్లి. జీకే రాచ పల్లి మడితాడు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిధున్ రెడ్డి మాట్లాడుతూ అవ్వ తాతలకు ఇస్తున్న పింఛన్ల పైన కూడా రాజకీయాలు చేస్తున్న దుర్మార్గమైన పార్టీ తెలుగుదేశం అని, చంద్రబాబు నాయుడు మళ్ళీ అధికారంలోకి వస్తే పెన్షన్ల కోసం మళ్లీ సచివాలయాల వద్ద పడిగాపులు పడాల్సిన దుర్భర రోజులు మళ్లీ వస్తాయని, కాబట్టి ప్రజలంతా విజ్ఞతతో ఓటు వేయాలి అన్నారు. అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ సుండుపల్లె మండల ప్రజలు ఎల్లప్పుడూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి మద్దతుగా మరోసారి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, పార్లమెంట్ అభ్యర్థిగా మిదున్ రెడ్డికి రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి తమను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు ఎర్రపురెడ్డి అజయ్ రెడ్డి, వీరబల్లి మదన్ రెడ్డి, టూరిజం బోర్డ్ డైరెక్టర్ అజంతమ్మ, మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకులు బిఎల్ నరసింహారెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, మైనారిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ అవినాష్‌పై కలిసి విష ప్రచారం చేసినా డిపాజిట్ గల్లంతే

### అవినాష్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటికి వస్తారు

### వైఎస్ఆర్సిపి నేత రెడ్యం వెంకట సుబ్బారెడ్డి

మైదుకూరు మేజర్ న్యూస్: ప్రజల కోసం అర్ధ రాత్రి అయిన అపరాత్రయినా అనునిత్యం అహర్నిశలు కృషి చేస్తున్న యువ పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి పై పిసిసి అధ్యక్షురాలు షర్మిల, వివేకా కుమార్తె సునీత లు పట్టణాల్లో గ్రామాల్లో నగరాల్లో వీధుల్లో సందుల్లో తిరిగి విషం చిమ్మినా షర్మిలకు డిపాజిట్ దక్కదని వైఎస్ఆర్సిపి నేత ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్. రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మైదుకూరు పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో శనివారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ.. టిడిపి, జనసేన, భాజపాతో కలిసి షర్మిల, సునీతలు కుమ్మక్కై లోకాయికారీ ఒప్పందం కుదుర్చుకొని వై. ఎస్ అవినాష్ రెడ్డిని ఓడించాలనుకోవడం పగటి కలని, ప్రపంచంలో ఎనిమిదివ వింత అని ఆయన ఎద్దేవా చేశారు. వివేకాను గొడ్డలితో నరికి చంపింది తానే అని స్వయంగా చెప్పి అప్రూవర్‌గా మారిన డ్రైవర్‌కు అండగా షర్మిలా, సునీతలు ఎందుకు ఉన్నారో కడప ప్రజలకు సమాధానం చెప్పాలని రెడ్యం సవాలు విసిరారు. వివేకా కుమార్తె సునీత కడపలో ఇటీవల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తే గతంలో వివేకాను చంపారని, సునీత చే అభియోగాలు మోపిన టిడిపి నేత బీటెక్ రవి, బీజేపీ నేత దేవగుడి ఆది నారాయణరెడ్డిలు ఆ సమావేశానికి హాజరై





జగన్, అవినాష్‌లపై విమర్శలు చేయడం ఏమిటని ఆయన నిలదీశారు. షర్మిల, సునీతలు కాలికి బలపం కట్టుకొని గ్లోబల్స్ ప్రచారం చేసినా జనం నమ్మకపోగా ఛీత్కారాలు తప్పవని ఆయన హెచ్చరించారు. టిడిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్ పార్టీ లు అందరు కలిసి వై ఎస్ అవినాష్‌ను దోషిగా చిత్రీకరించాలనుకున్న .. జగన్‌ను ముఖ్యమంత్రి కాకుండా.. ఎంపీగా అవినాష్‌ను కాకుండా అడ్డుకోవాలన్న అది అడిఆశయే అని అన్నారు. తూర్పున సూర్యుడు ఉదయించడం ఎంత వాస్తవమో.. జగన్ ముఖ్యమంత్రి కావడం అంతే వాస్తవమని స్పష్టం చేశారు. కార్యక్రమం లో వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షుడు కేపీ లింగన్న, మాజీ సర్పంచ్ చొక్కం రమేష్, వైఎస్ఆర్సిపి మండలం నేతలు మల్లె ఓబయ్య యాదవ్, మూలె భరత్ రెడ్డి పాల్గొన్నారు.

## వైయస్ షర్మిలపై అంకన్నగారి గురివిరెడ్డి మండి పాటు...





కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కడప ఎంపీ అభ్యర్థి వైయస్ షర్మిల కలసపాడులో వైయస్సార్సీపి ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను కలసపాడు వైసిపి నాయకుడు అంకన్న గారి గురివిరెడ్డి తీవ్రంగా మండి పడ్డాడు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైయస్ షర్మిలమ్మ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురు కావున మేమంతా ఆమెను గౌరవంగా చూస్తూ ఉంటే, ఆమె కలసపాడులో నిన్న మా ఎంపీ అభ్యర్థి పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం ఎంతవరకు సబవని అన్నారు. ముఖ్యంగా ఆమె కాంగ్రెస్ పార్టీ గురించి ప్రవేశపెట్టిన పథకాలు గురించి చెప్పకుండా హత్య రాజకీయాల గురించి చెప్పడం చాలా నీచ రాజకీయమని ఆయన ఎద్దేవా చేశారు. హంతకుడు ఎవరు...? అనేది న్యాయస్థానం చూసుకుంటుదని, ఇంకా కోర్టులో కేసు నడుస్తూ ఉంటే ఈమె అంతకుడు అని చెప్పడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఇలాగే ఆమె మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చ రించారు.. రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి అప్రతిష్ట తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ లో ఆమె చేరడం సిగ్గుచేటు అన్నారు...

సూర్య

# అక్రమంగా మట్టి తరలింపు

## పట్టించుకోని అధికారులు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :మండలంలోని వెల్లటూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పెద్ద దాసరి పల్లె చెరువు సమీపంలోని గాలేరు– నగరి కాలువ వద్ద నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నా అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి గాలేరు– నగరి కాలువ పనులను ప్రభుత్వం చేపట్టింది. కాలువ పనులు చేసేటప్పుడు ఇరువైపులా మట్టిని తవ్వి కట్టగా పోస్తారు. ఈ మట్టిని కొందరు అక్రమార్కులు అక్రమంగా తరలిస్తూ లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. గత నెల రోజుల నుండి రాత్రి 9 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. ట్రిప్పర్ల ద్వారా మట్టిని తరలించడంతో రోడ్డు వెంబడి ఉన్న తమపైర్లు దుమ్ము మూలంగా దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రిప్పర్ల మూలంగా రోడ్డు పాడైపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. రాత్రి వేళల్లో మట్టిని తరలించడం వల్ల ట్రిప్పర్ల శబ్దం వల్ల తమకు నిద్రాభంగం కలుగుతుందని పలువురు తెలిపారు. అక్రమ తరలింపు దారులు బలవంతులు కావడం వల్ల ఏమి చేయలేని నిస్సహాయ స్థితి నెలకొంది. సంబంధిత అధికారులకు ముడుపులు ముట్టడం వల్లే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో మట్టి అక్రమ రవాణా జరుగుతున్నా పోలీసులు గాని, రెవెన్యూ అధికారులు గాని పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గాలేరు– నగరి అధికారులు ఏం చేస్తున్నట్లు? గాలేరు– నగరికాలువ నిర్మాణ పనులకు సంబంధించిన మట్టిని నిర్భయంగా కొందరు తరలిస్తున్నా ఆ శాఖ అధికారులు ఏం చేస్తున్నారో తెలియడం లేదు. దీని మూలంగా చేసిన పనినే మళ్లీ చేయాల్సి ఉంటుంది. లక్షలాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : పట్టణంలోని భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రైల్వే కోడూర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద అసెంబ్లీ కన్వీనర్ గద్దం చెంగల్ రాజు ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేసినారు. అనంతరం కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా వందలాది మంది బైకులతో పట్టణములో ర్యాలీ నిర్వహించారు. అలాగే స్వాతంత్ర సమరయోధులు మన్యం పులి అల్లూరి సీతారామరాజు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహారాజశ్రీ శ్రీకృష్ణదేవరాయలు, అమర జీవి పొట్టి శ్రీరాములు, జ్యోతీరావు పూలే, వడ్డీ ఓబన్న గార్లను స్మరించుకుంటూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పనతల సురేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త క్రమశిక్షణతో సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణకు మారుపేరు బీజేపీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ అగ్రికల్చర్ సెల్ కన్వీనర్ తోట శ్రీనివాసులు , జయప్రకాష్ నారాయణ వర్మ , అసెంబ్లీ కో కన్వీనర్ గాజుల శ్రీనివాసులు , అసెంబ్లీ విస్తారక్ కోడూరు ఆదినారాయణ , అసెంబ్లీ కార్యదర్శి జోగినేని సుబ్బారావు , రామ సుబ్బారెడ్డి , జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి నిర్మలానంద , మహిళా నాయకురాలు ప్రభావతమ్మ ,కోడూరు మండలాధ్యక్షుడు నాగినేని బాలసుబ్రమణ్యం , ఓబులవారిపల్లి మండలాధ్యక్షులు రాజగోపాల్ రెడ్డి , పుల్లంపేట మండల అధ్యక్షుడు రామకృష్ణ, చిట్వేల్ మండల అధ్యక్షులు బాపూజీ , పెనగలూరు మండలాధ్యక్షులు మల్లికార్జున, ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి ఈటమాపురం సుబ్రహ్మణ్యం , సీనియర్ నాయకులు శంకర్రాజు , గౌరీ కుమార్ , లక్ష్మీనారాయణ , బాబు ఆచారి, కోడూరు ప్రధాన కార్యదర్శులు సాయం శ్రీధర్ , సాయికుమార్ ఆచారి, కిసాన్ మోర్చా జిల్లా మీడియా సెల్ కన్వీనర్ గడికోట సాంబశివ , పెనగలూరు మండలం ప్రధాన కార్యదర్శి రెడ్డి కృష్ణ, సాధు సుబ్బరాయుడు, పోకల బాలాజీ , మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హోరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం

## - సూపర్ సిక్స్ తో ప్రజల్లోకి దుసుకెళ్తున్న టిడిపి - వాడ వాడలా హారతులతో స్వాగతం పలికిన ప్రజలు
## - రైతు, నిరుద్యోగుల విషయంలో వైకాపా పూర్తి విఫలం - కూటమి ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి





వేంపల్లె, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి పార్టీ ప్రచారం హోరెత్తిస్తుంది. అలాగే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లోకి దుసుకెళ్తుంది. వాడ వాడలా ప్రజలు పూలవర్షం కురిపిస్తూ.. హారతులతో స్వాగతం పలికారు. శనివారం స్థానిక హరిజనవాడ, క్రిస్టియన్ కాలనీలో కూటమి కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బారామిరెడ్డి రెడ్డి డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనతో పాటు పులివెందుల కూటమి అభ్యర్థి ఎమ్.రవీంద్రనాథ్ రెడ్డి తనయుడు ఎమ్.రామ్ రెడ్డి, సీనియర్ నేత ఎస్వీ జయరామిరెడ్డి, మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, బిజెపి నేతలు సుష్మా, గాలిహరిప్రసాద్ లతో కలిసి పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు, వైకాపా ప్రజావ్యతిరేక పాలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కూటమి ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రచారం చేపట్టామన్నారు. ప్రజల్లో నుంచి మంచి ఆదరణ, విశేష స్పందన వస్తోందన్నారు. ఈ ఐదేళ్ల వైకాపా అరాచక పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. వైకాపా అరాచక పాలనను గద్దె దించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని తెలిపారు. వైకాపా ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ పథకాలని, మరోవైపు సామాన్య ప్రజలపై మోయలేని భారాలు వేస్తోందన్నారు. పథకాల ద్వారా ఇచ్చే డబ్బులు, పెంచిన విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ బస్సు ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ రూపంలో వసూలు చేస్తోందని మండిపడ్డారు. అలాగే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో, రైతులకు సంబంధించిన డ్రిప్, స్ప్రింకర్ ఇరిగేషన్ పరికరాలు అందించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వైకాపాది ప్రజా సంక్షేమ పాలన కాదని, ప్రజా కంటతడి పాలన అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అన్ని విధాలా నష్టపోయారని, రాష్ట్రాభివృద్ధి చీకటిమయంలో పడిందన్నారు. విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుంటేనే భవిష్యత్తు బాగుంటుందన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ద్వారా అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉంటారని, సూపర్ సిక్స్ పథకాలతో పేదల భవిష్యత్తు మారుతుందన్నారు. అంతేకాకుండా ప్రపంచ దేశాల్లో భారత్ ఐదవ స్థానంలో ఉందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడి ముందుకు వెళ్తుందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా ప్రజావ్యతిరేక ఓట్లు చీలకూడదనే ఉద్దేశంతోనే చంద్రబాబు, మోడీతో కలిశారని, అందుకు టిడిపి, జనసేన, బిజెపిలు కలిసి కూటమి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కూటమి ఎంపీ అభ్యర్థిగా తను, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్.రవీంద్రనాథ్ రెడ్డి పోటీ చేస్తున్నట్లు చెప్పారు. గత 30–35 ఏళ్ల నుంచి ఒకే కుటుంబం నుంచి ఎంపిగా పోటీ చేయడం, గెలవడం జరుగుతోందన్నారు. ఈసారి మార్పు రావాలని, మార్పు వస్తేనే మన జీవితాలు బాగుపడుతాయని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణాధ్యక్షుడు ఆర్.వి రమేష్, సీనియర్ నాయకులు మహమ్మద్ షబ్బీర్, ఎన్ఎస్ దర్బార్, ఎస్పి జయచంద్రారెడ్డి, డివి సుబ్బారెడ్డి, రామగంగిరెడ్డి, శేషారెడ్డి, షరీఫ్, మహమ్మద్, దస్తారమేష్, వేమాకుమార్, మడక శ్రీను, మల్లికార్జున, చంటి, నాగభూషణం, అల్లాబకష్, యాసిన్, ఈశ్వరయ్య, మురళీ, అరుణ్, గిరి, కొండయ్య, రమణ, రాములు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ కోసం మేము సైతం..

## టాటా మ్యాజిక్ ఆటో వర్కర్స్ యూనియన్



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మద్దతుగా మరల ఒకసారి మనందరి ప్రభుత్వాన్ని తెచ్చుకునేందుకు సంఘీభావం తెలుపుతూ శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి కోడూరు బస్టాండ్ వరకు టాటా మ్యాజిక్ వర్కర్స్ యూనియన్ వారి ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీని ప్రభుత్వ విప్ కొరుముట్ల శ్రీనివాసులు జండా ఊపి ప్రారంభించినారు. అనంతరం ఆటో వర్కర్స్ యూనియన్ వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి టాక్సీ కలిగిన ఆటో, టాటా మ్యాజిక్ వాహనదారులకు ఏటా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారని గుర్తు చేసారు. అవి మాకు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుంది అని అందుకు కృతజ్ఞత భావంగా మేము సైతం ప్రతి గడపకు ప్రతి ఇంటికి వెళ్లి మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, రాజంపేట ఎంపీగా మిథున్ రెడ్డిని, రైల్వే కోడూరు శాసనసభ్యులుగా కొరముట్ల శ్రీనివాసులుని గెలిపించుకోవడానికి మా వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ హేమన వర్మ, జిల్లా కోఆప్షన్ సభ్యుల అన్వర్ భాష జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, జెడ్పిటిసి రత్నమ్మ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు తుమ్మల సురేష్,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్,సర్పంచ్, సుబ్రహ్మణ్యం రాజు, సుబ్బయ్య, దార్ల చంద్రశేఖర్,గోపి,ఎంపీటీసీ పుష్పలత, మహేష్ రెడ్డి, బండారు మల్లి, కొరెడ్డి సిద్దయ్య, వైస్ కరీముల్లా,సిద్దయ్య, డీవీ రమణ, కన్నా, వెంకటేష్,మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి పాలన సరికొత్త అధ్యాయం

## వైసిపి అభ్యర్థి నిస్సార్ అహ్మద్ కితాబు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన రాష్ట్ర చరిత్రలో ఓ చారిత్రాత్మక ఘట్టమని మదనపల్లి నియోజకవర్గం వైయస్సార్సీపీ అభ్యర్థి నిస్సార్ అహ్మద్ కితాబునిచ్చారు. శనివారం మదనపల్లి మండలం, వేంపల్లి పంచాయతీలో మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, యువ నాయకులు బి.శశాంక్ రెడ్డి, వైసిపి నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఎన్నికలకు ముందు కేవలం రెండు పేజీల మేనిఫెస్టోను రూపొందించి, దానిని ఓ భగవద్గీత, ఖురాన్, బైబిల్ తదితర పవిత్ర గ్రంధాలతో సమానంగా భావించి వందశాతం హామీలను నెరవేర్చారని గుర్తుచేశారు.నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నవరత్నాలు అనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు .ముఖ్యంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థలను తీసుకొచ్చి పాలనలో సరికొత్త ఒరవడిని సృష్టించారన్నారు.త్వరలో జరుగబోవు శాసనసభ,లోక్ సభ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైసీపీని ఆదరించాలన్నారు.అదేవిధంగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జన్నే రాజేంద్ర నాయుడు, కొత్తపల్లి వైసీపీ కన్వీనర్ మహేష్ బాబు, చాట్ల బయన్న, వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలో బద్వేల్ అన్ని విధాల అభివృద్ధి చెందింది

## ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా



బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు అన్ని విధాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జగనన్న నేతృత్వంలో అన్ని విధాల అభివృద్ధి చెందిందని కడప ఎంపీ అవినాష్ రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ వైయస్సార్సీపి తనకు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి వై ఎస్ ఆర్ సి పి యువ నాయకులు ఆదిత్య రెడ్డి పేర్కొన్నారు.శనివారం బద్వేల్ మున్సిపాలిటీలోని బావ నారాయణ నగర్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వారికి బ్రహ్మరథం పట్టి గజమాలతో ఆహ్వా నించారు. వారు సభలో మాట్లాడుతూ జగనన్న తన పాద యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలు 99 శాతం పూర్తి చేశారని పేర్కొన్నారు. బద్వేల్ పట్టణంలో ఒకప్పుడు త్రాగునీటికి విలవిలలాడే వారిని ఈరోజు శ్రీశైలం రిజర్వాయర్ నుండి బ్రహ్మ సాగరకు నీటిని తరలించి తద్వారా బద్వేల్ త్రాగునీటిని అందించడంతోపాటు బద్వేల్ నియోజకవర్గంలోని చెరువుల కు నీరు అందించడంతో బద్వేలు నియోజకవర్గం పాడి పంటలతో కళకళలాడు తుందని పేర్కొన్నారు. వైయస్ షర్మిల రెడ్డి వైయస్ వివేకా నంద రెడ్డి హత్య పై నిజాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు చేస్తుందని నిజాన్ని మసి పూసి మారేడు కాయ చేస్తుందని పేర్కొన్నారు.ఆమె మాటలను ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నా నని వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అభివృద్ధి చేయని, అభివృద్ధి కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్లో జగనన్న చేసి చూపించాడని పేర్కొన్నారు. వైయస్ షర్మిల రాజకీయ దురుద్దేశంతో ఎంపీ అవినాష్ రెడ్డి నీ అప్రతిష్ట పాలు చేసేందుకు కంకణం గట్టుకుని దుష్ప్రచారం చేస్తుం దని పేర్కొన్నారు. ఏ చెల్లెలు అయినా అన్నల శ్రేయస్సు కోరు కుం టారు కానీ వారి పతనం కోరుకోరని పేర్కొ న్నారు. జగనన్నకు నాలాంటి అక్క చెల్లెల్లు రాష్ట్రంలో కోట్లల్లో ఉన్నారని వీరందరి ఆశీస్సులు తో జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అవుతాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క ఇంటికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూరి ఉందని, జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని పేర్కొన్నారు. ప్రజలంతా జగనన్న వైపై ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, కడప పార్లమెంటరీ ఇంచార్జి సురేష్ బాబు,బద్వేలు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి, ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి, బద్వేలు నియోజకవర్గం పరిశీల కులు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆదిత్యరెడ్డి, బద్వేలు నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సింగ మాల వెంకటేశ్వర్లు, కుడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాలరెడ్డి, సగర కార్పొరేషన్ చైర్పర్సన్ గానుగుపంట రమణమ్మ, గిద్దలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు బంగారు సీనయ్య, సుందరరామిరెడ్డి, యద్దారెడ్డి, నాగేశ్వర రావు, అధిక సంఖ్యలోనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు కడతాం... పట్టణ అభివృద్ధికి తోడ్పడతాం

## బద్వేలు భగత్‌సింగ్ నగర్ వాసులు

బద్వేలు మేజర్ న్యూస్: భగత్ సింగ్ నగర్ వాసులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి. సిపిఐ గత పది సంవత్సరాలుగా కాపురం ఉంటున్న పట్టించుకోని అధికా రుల భగత్‌సింగ్‌నగర్ వాసులతో స్థానిక సిపిఐ కార్యాల యం నందు వారి సమస్యల పట్ల సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశంలో భారత కమ్యూ నిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పట్టణ కార్యదర్శి పెద్దుల్లపల్లి బాలు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా భగత్ సింగ్ కాలనీలో నివాసం ఉంటూ దుర్భర జీవితం గడుపుతున్న పేద ప్రజలను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అయి నప్పటికీ బద్వేలు పట్టణం అభివృద్ధి చెందాలంటే పన్నుల రూపంలో వచ్చే ఆదా యాన్ని పెంచాలని అలా పెంచడానికి అవకాశం ఉన్నా కూడా అధికారులు పట్టించుకోవడంలేదని అక్కడున్న పేద ప్రజలు పేదలు అయినప్పటికీ మేము ఇంటి పన్నులు కట్టి బద్వేలు అభివృద్ధికి తోడ్పడతామని ప్రజలు అంటు న్నప్ప టికీ అధికారులు బద్వేల్ పట్టణ ఆదాయాన్ని పెంచాలనే ఆలోచన రాలేదని ఇప్పటికైనా భగత్‌సింగ్ నగర్ వాసులకు ఇంటి పన్నులు వేసి బద్వేలు ఆదాయాన్ని పెంచాలని అందుకు భగత్ సింగ్ నగర్ వాసులు సిద్ధంగా ఉన్నారని వారన్నారు బద్వేలు పట్టణంలో కబ్జాదారులకు కొమ్ము కాస్తున్న రెవెన్యూ మున్సిపాలిటీ అధికారులు పేదలు నివాసం ఉన్నచోట పేదల కాలనీలలో మౌలిక వసతులు




కల్పించడంలో విఫలమయ్యారని వస్తున్న వేసవి కాలంలో బద్వేలు పట్టణంలో ఇప్పటికే నీటి ఎద్దడి ఏర్పడిందని పేదల నివాసం ఉన్నచోట మున్సిపాలిటీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నీటి ఇక్కట్లు రాకుండా పేదల కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పేదల కాలనీలో మౌలిక వస్తువులు కల్పిస్తూ భగత్ సింగ్ నగర్ కు డోర్ నెంబర్లు వేసి సచివాలయాల పరిధిలో చేర్చాలని వారు కోరారు లేనిపక్షంలో భగత్ సింగ్ నగర్ సమస్యల పట్ల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు అడిగా వెంకటరమణ ఏరియా కార్యవర్గ సభ్యులు విజ యమ్మ యువజన నాయకులు అనిల్ భారత్ శాఖా కార్య దర్శులు నాగసుబ్బయ్య, సుబ్బారెడ్డి, సుబ్బరాయుడు నవనీతమ్మ పాల్గొన్నారు.

## టీడీపి అభ్యర్థి వరద సమక్షంలో

# సిద్దయ్యతో పాటు 150మంది టిడిపిలో చేరిక



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి సమక్షం లో మున్సిపల్ పరిధిలోని 39వ వార్డు నాయకులు సిద్దయ్యతో పాటు 150మంది అనుచరులు శని వారం వైసీపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికి వరదరాజుల రెడ్డి పార్టీ కండువా వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. తనకు మద్దతు తెలిపి జరగబోయే ఎన్నికల్లో అండగా నిలుస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రొద్దు టూరులో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తానని, శాంతి యుత ప్రొద్దుటూరును కల్పిస్తానని ఆయన అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పార్టీలో చేరిన వారిలో చంద్రశేఖర్, కొండయ్య, శివశంకర్, రాము, కుందా శంకరయ్య, పరమేష్ రాజు, నాగరాజు, ఓబులేసు, ఉట్టి సుబ్బయ్య, రామకృష్ణ, పుల్లయ్య, సంజీవరాయుడు, వెంకటరాముడు, బాలయ్య తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల లబ్ధి కోసమే అసత్య ప్రచారం

## షర్మిల, సునీత వ్యాఖ్యలపై అవినాష్ మండిపాటు

బద్వేలు మేజర్ న్యూస్: రానున్న ఎన్నికలలో లబ్ది పొందడమే లక్ష్యంగా షర్మిల, సునీతలు అసత్య ప్రచారం చేస్తున్నారని జనాదరణ కలిగిన జగన్మోహన్ రెడ్డి పార్టీని ఓడించడమే లక్ష్యంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నవారిపై ఓటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని ఈదుష్ప్ర చారంపై వ్యాకనించవలసివస్తే అది వారి విజ్ఞతకే వదిలేస్తు న్నానని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో ఎంపీ అవినాష్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు.ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి పలువురు వైఎస్ఆర్సిపి నాయకులతో కలసి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య కేసును వైయస్సార్సీపిపై మోపి ప్రజల సానుభూతిని పొంది తద్వారా ఎన్నికలలో లబ్ది పొందాలని ఎత్తులు వేస్తున్న వారికి ప్రజాక్షేత్రంలో ఓటర్ల మద్దతు లేదని ఈ విషయాన్ని స్పష్టంగా తెలిసిన టిడిపి ప్రోత్సాహంతో అనైతిక రాజకీయ విమర్శలకు వారు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటమి భయంతో విచక్షణ కోల్పోయిన వారిపై వ్యక్తిగతంగా సానుభూతి ప్రకటించడం తప్ప మరేమీ చేయలేనని ఎద్దేవా చేశారు ఎవరు ఎంత చేసినా వెనుకంజ వేయనని వైఎస్ఆర్సిపి గెలుపే లక్ష్యంగా ప్రజా మద్దతు ముందు కొనసాగుతునని పేర్కొన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ సంక్షేమ పథకాల్లో దేశంలోనే ప్రథమ స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచిందని జగన్మోహన్ రెడ్డి పథకాల వల్ల ప్రతి కుటుంబానికి ఎంతో కొంత మేలు జరిగిందని తెలిపారు. తాము లబ్ధి పొందామని నమ్మి



నప్పుడు మాత్రమే వైయస్సార్సీపీని గెలిపించేందుకు పాటుపడాలని పిలుపునిచ్చే ధైర్యం సాధారణ రాజకీయ నేతలకు ఉండదని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుంచి పటిష్టమైన నాయకత్వం కలిగిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కృషిచేసి వైయస్సార్సీపీని గెలిపించుకోవాలని అసత్య ప్రచారాలతో ప్రజలను సంక్షేమానికి దూరం చేయాలని చూస్తున్న ప్రతిపక్షాల కుట్రను తిప్పి కొట్టాలని అన్నారు. కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్ రెడ్డి అడా చైర్మన్ సింగసాని గురుమోహన్ సగర కార్పొరేషన్ చైర్మన్ రవణమ్మ బద్వేల్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి సుందరరామిరెడ్డి మున్సిపాలిటీ కన్వీనర్ ఈ.వై.యద్దారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్లు రాచపూడి వెంకటసాయి కృష్ణ, గోపాల్ స్వామి నాయకులు కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వాల్మీకి మహర్షి విగ్రహ కలాన్ని ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేయాలి

## - వాల్మీకి సంఘం ఏపీ అధ్యక్షుడు పులి శ్రీనివాసులు డిమాండ్

మదనపల్లె,మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా, వజ్రకరూరు మండలం,కొనకొండ గ్రామంలో వాల్మీకి విగ్రహ కలాన్ని ధ్వంసం చేయడంపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపు నివ్వడం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు ప్రకటించారు.శనివారం మదనపల్లి పట్టణం చిత్తూరు బస్టాండ్ వాల్మీకి సర్కిల్ నందు పులి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వాల్మీ కులు పాల్గొని నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా, గుంతకల్ నియోజకవర్గం, కొనకండ్ల గ్రామంలో జరిగిన వాల్మీకి మహర్షి విగ్రహ కలాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపు నిచ్చామన్నారు. భారతదేశ ~మంతా శ్రీరాముని ధర్మ పరిరక్షణలో సస్య శ్యామలంగా, మానవీయ విలువలను కాపాడే విధంగా సంపూర్ణ రామాయణం లిఖించిన ఆది కవి, లవకుశలకు గురువు, సీతాదేవి సంరక్షకుడు,మహర్షి



వాల్మీకి విగ్రహ కలాన్ని ధ్వంసం వెనుక ఉన్న శక్తులను వెంటనే అరెస్టు చేసి హిందూ మతాన్ని కాపాడాలని అనంతపురం ఎస్పీ, కలెక్టర్లకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సద్దల జయసింహ, కలిచర్ల నరసింహులు, నారాయణ, పారెసిపల్లి సహదేవ, మారుతీ నగర్ నాగరాజా,అరవ నిర్మలమ్మ, కృష్ణాపురం రామప్ప,మురన్న గారి వెంకట రమణ, రాజు, సాంబ, బగ్గిరి దేవా పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం అమ్ముతున్న వ్యక్తి



మదనపల్లె క్రైం, మేజర్‌న్యూస్ : కర్నాటక మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు. నిందితుడి అరెస్టుకు సంబంధించి మదనపల్లి తాలూకా ఎస్సై రవికుమార్ కథనం మేరకు.. మదనపల్లి మండలం చికిల బైలుకు చెందిన జి. శ్రీనివాసులు(51) కర్నాటక నుంచీ అక్రమంగా 144 టెట్రా పాకెట్లు తీసుకొచ్చి స్థానికులకు విక్రయిస్తుండగా సీజ్ చేసి, కేసు నమోదు అనంతరం అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

# ధరలు తగ్గించే ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం

### జెబిఎన్‌పి నేత దాసరి రవిశంకర్



కడప సిటి, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ధరలు తగ్గించి ప్రజలకు భారాన్ని తగ్గించే ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని జై భారత్ నేషనల్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపిలో అరాచక పాలన నడుస్తోందని.మద్యం ఏరులై పారిన అధిక రేట్లకు అమ్మకాలు జరుగుతున్నాయని ఆరోపించారు ప్రతి పక్ష నాయకులు నిరసన తెలపడం వారి హక్కు అని అన్నారు రాష్ట్రంలో కనీసం గుంతలు పూడ్చి రోడ్లు వేయలేని స్థితిలో వైకాపా ప్రభుత్వం వుందని తెలిపారు. ఉద్యోగులకు నెల నెలా కరెక్ట్‌గా జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు కాబట్టి భవిష్యత్తు బాగుండాలంటే జై భారత్ నేషనల్ పార్టీని బలోపేతం చేసి అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ నియోజకవర్గంలోని బక్కన్న గారి పల్లె, కుప్పాల పల్లె ,నేలవరం తాండా లలో పర్యటించి టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేయాలని కోరినట్లు చెప్పారు

# కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండల హెడ్ క్వార్టర్ నందు శనివారం రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రధాన రహదారిలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు, మండల ఎస్సై పెద్ద ఓబన్న ఆధ్వర్యంలో కేంద్ర బలగాలచే పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు మాట్లాడుతూ కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు కేంద్ర పారా మిలిటరీ బలగాలతో పోలీసుల కవాతును నిర్వహించడం జరిగిందని, రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎలక్షన్ లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకుని తమ ఇండ్లకు చేరుకోవాలన్నారు. ఎక్కడైనా కూడా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా మద్యం డబ్బులు ప్రలోభావాలకు గురి చేస్తే కఠినమైన చర్యలు తప్పవని, రానున్న ఎన్నికల్లో మండలంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రజల పూర్తిగా సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# నేడు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: సంస్కృతి సంప్రదాయాల సమాహారం పులివెందుల శిల్పా రామంలో వారంతపు సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం 5.40 గంటల నుండి రాత్రి 8.00 గంటల శ్రీ యువకిషోర్, యువరాజా డ్యాన్సింగ్ స్కూల్, పులివెందుల వారి చిన్నారులచే క్లాసికల్, జానపద మరియు వెస్టర్న్ మొదలగు నృత్య ప్రదర్శనలు ప్రదర్శించబడునని శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ ఒక ప్రకటన లో తెలిపారు. కావున పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదరు కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా ఆయన కోరారు.

# మనిషికి ధర్మాచరణ ముఖ్యం

### విద్యా వామదేవ తీర్థ స్వామి



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: మనిషి జీవితంలో ధర్మాచరణ ద్వారా పరిపూర్ణుడు అవుతాడని, ధర్మబద్ధంగా తాను సంపాదించిన ధనం లో కొంత సత్కార్యాలకు ఉపయోగించాలని మహారాష్ట్ర ఎల్లోరా టాకాశ్రమం పీఠాధిపతి శ్రీ విద్యా వామదేవ తీర్థ స్వామి అన్నారు. కడప నగరంలో శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం నందు శనివారం తెలుగు విశ్రాంత అధ్యాప కులు కొప్పరపు సూర్యనారాయణ రచించిన కర్మ బంధం- తెగని సంబంధం విద్యా వామదేవ తీర్థ స్వామి ఆవిష్కరించారు. అనం తరం ఆయన కర్మసిద్ధాంతం గురించి అనుగ్రహ భాషణం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ ధా ర్మిక విషయాలను గురించి వివరంగా చెప్పారు. పుస్తక రచయిత కొప్ప రపు సూర్యనారాయణ మాట్లాడు తూ తాను రచించిన పుస్తకం తమ గురువైన విద్యా వామదేవ తీర్థ స్వామికి అంకితం ఇవ్వడం తమ పూర్వజన్మ సుకృతం అని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న యోగివే మన విశ్వవిద్యాలయం పాలకమం డలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ భక్తి మార్గంలో ప్రయాణించే వారికి కర్మబంధం -తెగని సంబంధం పుస్తకం కరదీపికగా ఉపయోగపడుతుందన్నారు. సభాధ్యక్షులుగా వ్యవహరించిన డాక్టర్ గోపీనాథ్ జీవన స్రవంతిలో ఆధ్యాత్మిక ప్రయాణం అనే అంశం గురించి వివరించారు. కడప మృత్యుం యేస్వర సర్వమంగళ దేవి పీఠం అధ్యక్షులు జి రామకృష్ణ పుస్తక సమీక్ష చేస్తూ వర్తమాన సమాజా నికి,భావితరాలకు భద్రమైన జాగృతిని కలిగించేటువంటి ఆత్మజ్ఞాన భాండాగారం ఈ పుస్తకం అన్నారు. కార్యక్రం లో విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరా చారి,ప్రసాద్,అల్లం విజయకుమార్, రామచంద్రయ్య ప్రసంగించారు. కొప్పరపు వారు అతిథులు అందరినీ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కొప్పరపు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ గా వినియోగించుకోవాలి

### ఆర్వో వెంకటేసులు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు ఎన్నికల ఆర్వో వెంకటేసులు పేర్కొన్నారు. పులివెందులలోని 301 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇప్పటి నుంచే అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు. పులివెందుల లోని మినీసెక్రటేరియట్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో శనివారం ఆయన మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విజిలెన్స్ టాస్క్ ఫోర్సు, ఫ్లయింగ్ స్క్వాడ్, ప్రత్యేక బృందాలు, చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు ఆధారాల్లేకుండా తరలిస్తున్న రూ.32 లక్షలు నగదు, అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ప్రచారాల్లో పాల్గొన్న ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేశామన్నారు. ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎన్నికల పై గ్రామదర్శిని

### పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి



కలసపాడు మేజర్ న్యూస్: మండలం కేంద్రమైన కలసపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎగువ తమల పల్లెలో శనివారం పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ చిరంజీవి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో అందరు కలిసి మెలిసి ఉండాలని ఎవరి ఓటును వారు వినియోగించుకోవాలని ప్రలోభాలకు,లొంగకుండా మద్యానికి, డబ్బులకు, ఇతరులు నాయకుల ఒత్తిడికి దూరంగా నిర్భయంగా ఓటు వేసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఏఎస్ఐ నాగేం ద్ర హెడ్ కానిస్టేబుల్ నాగార్జున కానిస్టేబుల్ రాజకుమార్ రవి తేజ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మత విద్వేషాలతో బిజెపి ఎన్నికలు నిర్వహించడం తగదు




కడప సిటి, మేజర్‌న్యూస్: దేశంలో ఎన్నికల ప్రక్రియ ఆ కమిషన్ ద్వారా రాజ్యాంగబద్ధంగా జరగనీయకుండా ప్రతిపక్షాలపైన, రాష్ట్ర ప్రభుత్వా లపైన కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించి దాడులు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కమిటీ సమావేశాలు కడప నగరం హరిత హొటల్లో శుక్ర, శనివారాలలో రెండు రోజులు పాటు జరిగాయి. ఈ సమావేశానికి ఓ.పి,డి.ఆర్.రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఓపిడిఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీనియర్ న్యాయవాది ఆర్. రామ్ కుమార్ మాట్లాడుతూ 2024లో జరగబోతున్న ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరగనీయకుండా బిజెపి ప్రభుత్వం అనేక రూపాలలో ఎన్నికల వ్యవస్థలను, ఇతర రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల బాండ్ల రూపంలో ఆరువేల కోట్ల రూపాయలకు పైబడి అక్రమంగా సేకరించి ఫెడరల్ వ్యవస్థకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వాలను ప్రతిపక్షాలను అణచివేసే పద్ధతిలో ముందుకు పోతుండడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కుల మత విద్వేషాలను రెచ్చగొడుతూ అదనంగా ధన బలాన్ని ఉపయోగిస్తూ బిజెపి పార్టీ ప్రజల ఓటు హక్కు పై దాడి చేస్తున్నట్లు న్యాయవాది రామకుమార్ విమర్శించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర విభజన చట్టం 2014 లోని అన్ని అంశాలు అమలుకై తమ తమ విధానాలను రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆయన డిమాండ్ చేశారు. ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. ఈశ్వర్, జి సంగీతరావు, శివారెడ్డి, ఆమెన్ పీరా, కరుణాకర్ రావు నరసింహులు, కే. ఉపేంద్ర, ఎస్.నారాయణమ్మ పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి పై జడ్జికి ఫిర్యాదులు

### డ్వాక్రా ఆసరా డబ్బులు జమ కాలేదని ఫిర్యాదు చేసిన మహిళలు




సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం మండలం కుమ్మరి నాయన పల్లి గ్రామంలో శనివారం మండల లీగల్ కమిటీ సర్వీస్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్, మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య అధికారి డాక్టర్ ప్రకాష్,గ్రామ సర్పంచ్ ప్రతినిధి పులి బాలయ్య,ఉపసర్పంచ్ఎల్లారెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరు ఎటువంటి తగాదాలకు పోకూడదని, ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, సమస్యలు పరిష్కారం కోసం లీగల్ కమిటీ సర్వీస్ ఆధ్వర్యంలో పరిష్కరించు కోవచ్చని ఆయన తెలియజేశారు. గ్రామంలో నీటి సమస్యపై జడ్జి దృష్టికి గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. పెన్నా నది నుండి మంచినీరు ట్యాంకు లోకి రావడం లేదని, ఫిర్యాదు చేశారు డ్వాక్రా రుణమాఫీ డబ్బులు మా అకౌంట్లో జమ కాలేదని గ్రామ మహిళలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

# పేరు మార్పు

నా పేరు గతంలో చమర్తి రాధా నా పాస్ పోర్ట్ లో కూడా అదే పేరు నమోదయింది. కొన్ని జాతక రీత్యా కారణాలవల్ల చమ్మర్థి రాధమ్మగా మార్పు చేయడమైనది నా ఆధార్ కార్డు మరియు పాన్ కార్డులో కూడా చమర్తి రాధమ్మగా ఉన్నది. నా పాస్ పోర్ట్‌లో నా పేరు మార్చుకోనుటకు ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను.

## విద్యార్థులు నూతన టెక్నాలజీలపై దృష్టి సారించాలి

### ఎల్‌టిఐ మైండ్ ట్రీ సీనియర్ డైరెక్టర్ ఆశిష్ చద్దా



కురబలకోట, మేజర్‌న్యూస్: మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగము వారు శనివారం జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోసియంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ డైరెక్టర్, ఆశిష్ చద్దా, ప్రోగ్రాం అండ్ ప్రాజెక్ట్ మేనేజ్మెంట్, ఎల్ టిఐ మైండ్ ట్రీ, బెంగళూరు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేటెస్ట్ టెక్నాలజీలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి జాబ్ కావాలంటే లెర్న్, అడాప్ట్, స్కిల్ చేంజింగ్ ఎబిలిటీ అనే మూడు క్వాలిటీలు తప్పనిసరని ఆయన అన్నారు. కమ్యూనికేషన్ ప్రతి విద్యార్థికి అవసరమన్నారు. వన్ టూ వన్ కమ్యూనికేషన్ ముందుగా ప్రారంభించి, తద్వారా ఎక్కువ మందితో మాట్లాడాలని, మనకు మనమే స్కిల్స్‌ను పెంపొందిచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఏవైనా రెండు ప్రోగ్రామింగ్ లాంగ్వేజీలపై పట్టు సాధించాలన్నారు. ఒకటి ట్రెడిషనల్ లాంగ్వేజ్ మరొకటి కొత్త లాంగ్వేజీపై పట్టు సాధించాలన్నారు. ప్రాంప్ట్ కంప్యూటింగ్ స్కిల్స్ పై శ్రద్ధవహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి, డీన్ కంప్యూటర్ సైన్స్ బిబాసా చక్రబర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో తటస్థ ఓటర్ల చూపు ఎవరివైపు..?

**- మేధావుల మౌనం రాష్ట్ర భవిష్యత్తుకి ప్రమాదం..?**
**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి అప్పినపల్లి భాస్కరాచారి**



మదనపల్లె, మేజర్‌న్యూస్: మేధావుల మౌనం రాష్ట్ర, ప్రజల భవిష్యత్తుకి పెనుప్రమాదకరమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం అయన మాట్లాడుతూ తటస్థుల వైఖరి ఎటు వైపు వుంటుందో వారికే అధికారం వరించబోతొందనే విషయాన్ని స్పష్టం చేశారు. ఎన్నికలు సమిపిస్తున్న నేపథ్యంలో మేధావులు మౌనం వీడి సమాజాన్ని జాగృతం చేయాలన్నారు. పాలక, ప్రతి ప్రతిపక్షాలు తీసుకుంటున్న నిర్ణయాలపై పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు జరుగుతోందా, లేదా నష్టం చేస్తున్నారా అనే విషయాలపై స్పందించాల్సిన అవసరం మేధావులపై ఎంతైనా ఉందన్నారు. పేదవారు తక్కువ ఖర్చుతో భోజనం తినే అన్నా క్యాంటీన్లు మూసి వేసినప్పుడు ఏ ఒక్క మేధావి నోరు మెదపలేదని, పేదవారికి ఉపాధి ఇచ్చే నిర్మాణ పనులు ఆగేలా ఇసుక రద్దు నిర్ణయం ఏఒక్క మేధావికి కానరాలేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు పిజి చదవడానికి ఫీజు రీయింబర్స్మెంట్ రద్దు చేసినపుడు గొంతెందుకు మెదప లేదని, పేదలు ప్రయాణించే ఆర్టీసి విద్యుత్ బస్ ఛార్జీలు పెంచినపుడు భారం తగదని ఎవ్వరు అనలేదే ఎందుకని సూటిగా ప్రశ్నించారు. పేదవాడి బలహీనత ఆసరాగా చేసుకుని మద్యం ధరలు భారీగా పెంచిన ఒక్క మేధావులు తప్పు అని చెప్పలేక పోవడం బాధాకరమన్నారు. పేరుకు మాత్రమే పేదవారి పక్షమని చెప్పుకుంటూ పేదల జేబుకి చిల్లులు పెట్టిన ఉదంతాలు అనేకం ఉన్నా మేధావుల మౌనం తగదన్నారు. రాష్ట్రంలో ప్రజల హక్కులు, స్వేచ్ఛను హరించే విధానాలపై మేధావులు తమ గళం వినిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికీ పెన్షన్ పంపిణీ చేసే అవకాశం ఉన్నా వృద్ధులు, రోగులకు, మహిళలకు ఇబ్బంది కలిగేలా ప్రభుత్వ వ్యవహార శైలిపై చూస్తే ప్రేమ పేదవారిపైనా? లేదా పెత్తందారులపైనా? అనే విషయం స్పష్టత రావాల్సి ఉందన్నారు. త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో ప్రజలు, తటస్థులు తమ ఓటుతో రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే నాయకులని ఎన్నుకోవాలని డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి విజ్ఞప్తి చేశారు.

## దేవగుడి ఆత్మీయ సభలో టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి కడప పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థులను, కడప ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని కడప పార్లమెంటు అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పిఎన్ఆర్ కళ్యాణ మండపం నందు దేవగుడి నారాయణరెడ్డి ఆహ్వానం మేరకు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కడప తెలుగుదేశం పార్టీ (ఎన్డీయే కూటమి) పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కడప పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతూ ఇక్కడికి వచ్చిన బంధువులకు, ఆత్మీయులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ వంతు సాయం చేయాలని సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి ప్రొద్దుటూరు నియోజవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా నంద్యాల వరదరాజులరెడ్డిని అలాగే తనను కడప పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవగుడి వారి ఆత్మీయులు, బంధువులు, తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఐ.ఎన్.టి.ఎస్.ఒలో శ్రీచైతన్య ప్రతిభ



రాయచోటి మేజర్ న్యూస్: ఐ.ఎన్.టి.ఎస్.ఓలో అత్యుత్తమ బహుమతులు సాధించిన రాయచోటి శ్రీ చైతన్య విద్యార్థులకు కడప డివిజన్ ఎ.జి.యం డి.రమణయ్య అభినందనలు తెలియజేశారు. 3 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఐ.ఎన్. టి.ఎస్.ఒ జాతీయ విధానంలో ఆంగ్లం, గణితం, సైన్స్ మరియు జనరల్ నాలెడ్జ్ విభాగాల్లో నిర్వహించిన పరీక్షా ఫలితాల్లో రాయ చోటి విద్యార్థులు ల్యాప్ టాప్‌లు, ట్యాబులు, మెడల్స్ తోబాటు వివిధరకాల బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆర్.ఐ.పి మహబూబ్ బాషా పిల్లల తల్లిదండ్రులతో కలిసి విజేతలకు మెడల్స్‌తో బాటు బహుమతులు అందజేశారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ జి.నాగనరేంద్ర, డీన్ అల్లాబక్ను వైఎస్ ప్రిన్సిపాల్ కె.జీవానందం ఎ.ఒ వెంకట్రాజు, సి బ్యాచ్ ఇంచార్జ్ కిరణ్ ప్రైమరీ ఇన్చార్జి నస్రీన్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన సిఐ దస్తగిరి




ముద్దనూరు మేజర్‌న్యూస్ : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో యస్. పి ఆదేశాల మేరకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ దస్తగిరి తెలిపారు, చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో యస్ఐ మైనుద్దీన్, ఏ.యస్.ఐ శ్రీనివాసులు , మహిల కానిస్టేబుల్ పాల్గొన్నారు .

## రాజంపేట అన్నమాచార్యలో గెస్ట్ లెక్చర్

రాజంపేట, మేజర్‌న్యూస్ : రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. స్మార్ట్ ఎలక్ట్రిక్ గ్రిడ్ అను పేరిట ప్రారంభమైన గెస్ట్ లెక్చర్ కు డాక్టర్ సురేష్ కుమార్, మిక్కిలి, అసోసియేట్ ప్రొఫెసర్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గోవా వారు రీసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఇందులో బేసిక్ కాన్సెప్ట్స్ ఆఫ్ స్మార్ట్ ఎలక్ట్రిక్ గ్రిడ్, విజన్ ఆఫ్ స్మార్ట్ ఎలక్ట్రిక్ గ్రిడ్, పాస్ట్, ప్రజెంట్, ఫ్యూచర్ గ్రిడ్ ఆర్కిటెక్చర్, కన్వెన్షనల్ అండ్ స్మార్ట్ గ్రిడ్, కేటగరైజేషన్ ఆఫ్ ఈవీస్, ఈవీ ఛార్జింగ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, చార్జింగ్ లొకేషన్స్ మరియు ఫేమ్ ఇండియా స్కీమ్ అను అంశాలు గురించి తృతీయ సంవత్సరం విద్యార్థులకు అవగాహన కల్పించారు. చివరగా అధ్యాపక బృందానికి, పరిశోధన పరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఇటువంటి కార్యక్రమాలు వలన పొందిన మేథస్సును ఉపయోగించుకొని విద్యార్థులు పరిశోధనలవైపు అడుగులు వేయాలని ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం పద్మలలిత పిలుపునిచ్చారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసి దేశాభివృద్ధికి పాటుపడాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వీ నారాయణ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి బిటెక్ ఈఈఈ విభాగంలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు హాజరయ్యారు. ఈ గెస్ట్ లెక్చర్‌కు ఎల్ బయ్యారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈఈఈ విభాగం సమన్వయ కర్తగా వ్యవహరించారు.

## కేంద్ర సాయుధ బలగాల కవాతు



ఒంటిమిట్ట. మేజర్‌న్యూస్ : కడప జిల్లా ఎస్పి సిద్ధార్ధ కౌశల్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ నుంచి గ్రామంలో శనివారం సాయంత్రం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం రాజు, సబ్ ఇన్‌స్పెక్టర్ మధు సూదన్ రావు ఆధ్వర్యంలో కేంద్ర సాయు ధ బలగాల కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గ్రామ స్తులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ రావడంతో గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందని ఎన్నికల సమయంలో ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవచ్చని బూత్ వద్ద ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రశాంత వాతా వరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా ప్రజల్లో ఉన్న భయాందోళనలను పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలంతా స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకునేలా గట్టి బద్ధత బలగాలు ఏర్పాటు చేసి ఓటర్లకు అన్ని విధాల రక్షణ కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఈ కవాతులో స్థానిక పోలీసు సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో

## 30 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



బద్వేలు మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎత్తి రాజుపల్లె గ్రామంలోని 30 కుటుంబాలు వైఎస్ఆర్సిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ కార్య క్రమంలో వీరంతా టిడిపిలో చేరారు ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి ఎంతోకాలంగా కంచుకోటగా ఉన్నదని దివంగత మంత్రి వీరారెడ్డి కాలంనుండి గ్రామస్థాయిలో బలమైన నాయకత్వాన్ని కలిగిన టిడిపి శ్రేణులు ఏకమవు తున్నాయని ఆమె హర్షం వ్యక్తం చేశారు. సంక్షేమ మంత్రంతో ప్రజలను మోసం చేస్తున్న వైయస్సార్సీపీ నేతలు రానున్న ఎన్నికలలో ప్రజలు వైయస్ఆర్సీపీని ఓడిస్తారని అన్నారు పొత్తుల్లో భాగంగా బిజెపి, జనసేనతో కలసి ముందుకు రావడం వలన ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలిచిన బొజ్జ రోషన్నకు సామాజికంగా అభివృద్ధిని ఆకాంక్షించే అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని అన్నారు. దేశంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబు కలసి పని చేయడం వల్ల రాష్ట్ర, దేశ అభివృద్ధి దోహదపడు తుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రూరల్ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి సీనియర్ పార్టీ నాయకులు సింగరయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

# రాష్ట్రాభివృద్ధి టీడిపికే సాధ్యం

## అభివృద్ధిలో వెనుకబడ్డ తంబళ్లపల్లె - టిడిపి తంబళ్లపల్లె అభ్యర్థి జయచంద్ర రెడ్డి




ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలంలో శనివారం తంబళ్లపల్లి తెలుగుదేశం జనసేన బిజెపి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరపల్లి జయచంద్రారెడ్డి కోనేటివారిపల్లి పంచాయతీ పరిధిలోని ఏసువారిపల్లి, దాసెట్టివారిపల్లి, ఏడుమడకలవారిపల్లి రాయపువారిపల్లి, తంబలవారిపల్లి, సోంపల్లి గ్రామాల్లో బాబు బాబు సూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రచారం చేపట్టారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో తంబలపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో ఎంతో వెనుకబడిందని తంబళ్లపల్లి తేదేపా అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మహిళలు స్వాగతం పలుకుతూ ఆహ్వానిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్రంలో దౌర్జన్యలు, భూ దోపిడీలు అధికం అయ్యాయి అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తేదేపాను గెలిపించాలని ఆయన కోరారు, సోంపల్లి పంచాయతీలోని పలువురు వైసీపీ నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాలగిరి సిద్ధ, రాజంపేట పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రగుడి సురేష్, మాజీ జడ్పిటిసి కువైట్ శంకర్, తంబళ్లపల్లి నియోజకవర్గం బీసీ సెల్ కన్వీనర్ చెన్న కృష్ణ, ఎక్స్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కె.వి రమణ. మాజీ ఎంపీటీసీలు అడవిచెరువు రమణారెడ్డి, వెంకట సిద్దయ్య మరియు తెలుగుదేశం పార్టీ బూతు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జీలు జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# షర్మిలమ్మ నాయకత్వంతో ఆంధ్ర ప్రదేశ్‌లో రాజన్న పాలన సాధ్యం

## బద్వేల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.డి. విజయజ్యోతి



కలసపాడు మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గం యస్సీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.డి విజయ జ్యోతి వారి నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ కడప జిల్లా పార్లమెంట్ అభ్యర్థి వైయస్ షర్మిలమ్మ బస్సు యాత్రను విజయవంతం చేసిన బద్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరియు నాయకులకు బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాని ఇదే ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇంటింటి ప్రచారం సోమవారం నుంచి చేయబోతున్న ప్రచారానికి నాకు సహకరించి పార్టీని బలోపేతం చేయాలని కోరుకుంటున్నానన్నారు. ఈ సమయంలో ప్రజల ముందుకు మీ ద్వారా తీసుకురాదలకున్నాను నిన్న బస్సు యాత్ర సందర్భంగా షర్మిలమ్మ మాట్లాడినా మాటలను వ్యతిరేకిస్తూ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే, ప్రముఖ నాయకుల మాటలను నేను ఖండిస్తున్నానన్నారు. జరుగుతున్న పరిస్థితులు ఏవి వాస్తవమో ఏవి అవాస్తవమో అందరికీ తెలుసునా చట్టంలో ఉండే బలహీనతలను తీసుకొని వివేకానంద రెడ్డిని హత్య చేసి ఐదు సంవత్సరాల అయినప్పటికీ దోషులను చట్టానికి పట్టించలేదని బాధకలుగుతుందన్నారు. సీఎం స్థానంలో ఉండి సొంత చిన్నానానే హత్య చేయబడిన పట్టించుకోలేదనే బాధలో షర్మిలమ్మ తండ్రిని కోల్పోయిన బాధతో సునీతమ్మ మాట్లాడడం తప్పా.. తన మన భేదం లేకుండా న్యాయం కోసం పోరాడే నాయకులే మనకు అవసరం అయినా న్యాయం కోసం నిలదీసి అడుగుచున్న నాయకత్వం మన రాష్ట్రానికి అవసరం ఇలాంటి నాయకులే ప్రజా శ్రేయస్సు చూడగలుగుతారు కాబట్టి బద్వేల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆలోచించి హస్తం గుర్తుకు ఓటు వేసి షర్మిలమ్మ నాయకత్వం ద్వారా రాజన్న పాలన కొనసాగిద్దామని వారు అన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు

## మదనపల్లె ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా



మదనపల్లె, మేజర్‌న్యూస్ : సూపర్ సిక్స్ పథకాలతో ఏపీ ప్రజల జీవితాల్లో వెలుగులు ఖాయమని మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా పేర్కొన్నారు.పట్టణం 1వ వార్డులో టిడిపి ఎన్నికల ప్రచారం వార్డు ప్రజల ఆదరాభిమానాల మధ్య ముందుకు సాగింది.శనివారం షాజహాన్ బాషాకు అనపగుట్ట ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు.స్థానిక ప్రజలను నేరుగా కలుసుకుంటూ, సమస్యలు తెలుసుకొంటు సూపర్ సిక్స్ పథకాల వివరిస్తూ కరపత్రాలు అందించి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆశీర్వదించి శాసనసభకు పంపిస్తే ఒకటవ వార్డులోని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఒకటో వార్డులో పేద ప్రజల నివాసం ఉన్న ప్రాంతాలలో తిష్ట వేసిన సమస్యలను ఆరా తీశారు.జీవనోపాధి కోసం సుదీర్ఘ ప్రాంతాల నుంచి వలసలు వచ్చి ఇక్కడ స్థిరపడిన పేద ప్రజలకు త్వరలో అధికారంలోకి వచ్చే ఉమ్మడి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తుందన్నారు.టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు,రెండవ వార్డ్ ఇంచార్జ్,క్లస్టర్ ఇంచార్జ్ యర్రబల్లి వెంకటరమణ రెడ్డి ఇంటికి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా వెళ్లారు.సందర్భంగా ఆయనకు పూలమాల శాలువాతో యర్రబల్లి స్వాగతం పలికారు.యర్రబల్లి వెంకటరమణారెడ్డి తెలుగుదేశం పార్టీకి వీర విధేయుడుగా నిస్వార్థంగా సేవలు అందిస్తూ ఉండడంపై అభినందిస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థుల విజయానికి పూర్తి సహకారాన్ని అందించాలని షాజహాన్ బాషా కోరారు.పార్టీ ఆదేశాల మేరకు తమ సహకారం కొనసాగుతుందని యర్రబల్లి స్పష్టం చేశారు.అదేవిధంగా మండలంలోని పొన్నూటి పాలెం గ్రామ పంచాయతీలో పిచ్చలవాండ్లపల్లి,సవరంవారి పల్లెలో,కోళ్లబైలు పంచాయతీలో దిగువ మిట్టామర్రి,ఎగువ మిట్టామర్రి గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమై కష్టసుఖాలను తెలుసుకుంటూ ఎన్నికల్లో ఉమ్మడి పార్టీల తరపున తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.తాను నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి పేదల పక్షాన చట్టసభలో గళమెత్తి సమస్యల పరిష్కారానికి,అభివృద్ధికి సేవలు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కంచెర్ల మల్లికార్జున నాయుడు,ఎస్.ఏ.మస్తాన్,నవీన్ చౌదరి, డ్యాన్స్ రెడ్డెప్ప, ఆంజనేయులు,రామిశెట్టి నీలకంఠ,మహబూబ్ ఖాన్ ,ప్రభాకర్, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# భాజపాతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్



మదనపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని,రాష్ట్ర భవిష్యత్తు కోసం ఉమ్మడి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు పట్టం కట్టాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ పేర్కొన్నారు. శనివారం మదనపల్లె పట్టణంలోని, సొసైటీ కాలనీ నందు గల బిజెపి కార్యాలయం నందు పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా కాషాయ జెండాను ఎగురవేసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి,ఉమ్మడి పార్టీల రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్,రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చంద్రమౌళి,సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహా రెడ్డి,సురేష్ రెడ్డి,రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి,మదనపల్లి అసెంబ్లీ కన్వీనర్ భగవాన్,కిసాన్ మోర్చా జోనల్ అధ్యక్షుడు కోసూరి కిరణ్ కుమార్, బిజెపి పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్, బండి ఆనంద్,జర్మన్ రాజు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్, సిటిఎం రైల్వే బోర్డు అభివృద్ధి కమిటీ సభ్యులు కృష్ణయ్య వర్మ,పూల నాగరాజు,వేణుగోపాల్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత సుదీర్ఘమైన చరిత్ర కలిగిన బిజెపికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. నేడు 45వ వసంతంలోకి అడుగుపెట్టడం గర్వంగా ఉందన్నారు.2014,2019 ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు కావలసినన్ని సీట్లు సాధించి సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్టీ బిజెపినన్నారు.

# ఉమ్మడి అభ్యర్థి గెలుపై తమ లక్ష్యం

## టిడిపి ఇన్‌చార్జి రూపానంద రెడ్డి



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి జనసేన పార్టీ ఆరవ శ్రీధర్ గెలుపే తమలక్ష్యమని టిడిపి ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. శనివారం సాయంకాలం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర అధ్యక్షతన జనసేన టిడిపి, బిజెపి, కూటమి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గానికి జరిగిన అన్యాయాన్ని సహించలేక ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని, కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్‌ను, రాజంపేట ఎంపీ అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించినట్లయితే అభివృద్ధి ఏంటో చూపిస్తానని హామీ ఇచ్చారు. కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీగా విజయం సాధించినట్లయితే కేంద్ర మంత్రి అవుతారని అభివృద్ధి చేసేందుకు వీలుంటుందని అన్నారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర మాట్లాడుతూ కూటమి పార్టీలలోని కార్యకర్తలు నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసే జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌ను, గెలిపించేందుకు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని అన్నారు. సోమవారం చిట్వేలి మండలం రాజుగుంట నుంచి ఉమ్మడి అభ్యర్థి ప్రచారం శ్రీధర్ తో కలిసి ప్రారంభిస్తామని నాగేంద్ర తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కట్టా గుండయ్య,గడ్డికోట సుబ్బరాయుడు,గుని పాటి చెన్నరాయుడు, చంద్ర మోహన్, జనసేన నాయకులు జోగినేని మణి,వెంకటేష్,సర్పంచి సంయుక్త, జ్యోతి,సభాపతి, నాగరాజ,బిజెపి నాయకులు గడ్డం చంగల్ రాజు, మలిశెట్టి మాధవయ్య, పులపత్తూరు రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు మేలు జరగాలంటే చంద్రబాబు సీఎం కావాలి

మదనపల్లె, మేజర్‌న్యూస్ : ముస్లిం మైనార్టీలకు మేలు జరగాలంటే ఏపీకి చంద్రబాబు నాయుడు మరోసారి ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు షేక్ హసీనా ఆకాంక్షించారు.పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం తనవంతు సాయంగా ముస్లిం పేద మహిళలకు రంజాన్ తోఫా అందజేశారు.ఈ సందర్భంగా హసీనా మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు.ముఖ్యంగా రంజాన్ తోఫా,దుకాణ్ ముకాణ్,విదేశీ విద్య,షాదీ ముబారక్ తదితర పథకాలను అమలు చేశారన్నారు.వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలను రద్దుచేసి ముస్లింలకు అన్యాయం చేసిందన్నారు.తిరిగి ఆ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే తెలుగుదేశం పార్టీని మైనార్టీలు ఆదరించాలన్నారు. అదేవిధంగా త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషాను అఖండమెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# బ్రౌన్ గ్రంథాలయానికి 680 పుస్తకాలు బహూకరణ



కడప ఎర్రముక్కుపల్లె మేజర్ న్యూస్: విజయవాడలోని విద్యాధర పురంలో ఉండే సీనియర్ పాత్రికేయులు వేలూరి కౌండిన్య, తన కుమారుడు కృష్ణశాస్త్రి, కోడలు అనూషలతో కలసి శనివారం తన స్వగృహంలోని 680 పుస్తకాలను సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణరావు, సిబ్బంది నీలకంఠేశ్వర్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి మాట్లాడు తూ వేలూరి కౌండిన్య బహూకరిం చిన అమూల్యమైన గ్రంథాల్లో వేటూరి పాట, పెద్దిభొట్ల సుబ్బరామ య్య నవలలు, నవ్య నీరాజనం, కూచిపూడి భాగవతుల చరిత్ర, శ్రీపాద చిన్నకథలు, విస్మృత కథ (కథా సంకలనం), బెజవాడ చరిత్ర, కథానిక స్వరూప స్వభావా లు, ఆలాపన (వ్యాస సంకలనం), ఆర్.ఎస్.సు దర్శనం జీవన రేఖలు, వేయిపడగలు–సమకాలీనత–సార్వజనీనత తదితర గ్రంథాలు న్నాయన్నారు. గ్రంథాలయానికి పుస్తకాలను బహూకరించిన వేలూరి కౌండిన్యను యోగి వేమన విశ్వవి ద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య అభినందించారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డా చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ, ఎం.మౌనిక హర్షం వ్యక్తం చేశారు.

# యువజనోత్సవాల్లో విజేతలుగా నిలిచిన వైవియూ విద్యార్థులు

## వైవియు అధికారుల ప్రశంసలు



కడప వైవీయు, మేజర్‌న్యూస్: జాతీయ స్థాయి యువజనోత్సవాలలో విజేతలుగా నిలిచిన యోగివేమన విశ్వవిద్యాలయ విద్యార్థులను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్,కులసచివులు ఆచార్య వై.పి. వెంకట సుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్. రఘునాథరెడ్డి అభినందించారు. యోగి వేమన విశ్వవిద్యాలయా లలిత కళలు విభాగం విద్యార్థులు ఈ ఏడాది జనవరిలో జరిగిన దక్షిణ భారత దేశ యువజనోత్సవాలలో ప్రధమ,ద్వితీయ, తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచిన జాతీయ స్థాయికి అర్హత సాధించారు లూదియాన, పంజాబ్ అగ్రికల్చరల్ విశ్వవిద్యాలయంలో మార్చి 27నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి యువజనోత్సవాలలోపోటిపడ్డారు.ఈ యువజనోత్సవాల్లో దాదాపుగా 108 విశ్వవిద్యాలయాలు పోటీపడగా వారిలో వైవీయూ విద్యార్థులు వై. అరవింద్ (కార్టూన్ విభాగంలోద్వితీయ స్థానం), డి.రమాజ్యోతి(రంగోలి విభాగంలో తృతీయ స్థానం, దేవదాసు (పోస్టర్ మేకింగ్ విభాగంలో (తృతీయ స్థానం), కె. శ్రీలత (మెహందీ ఆర్ట్స్ విభాగంలో (తృతీయ స్థానం) విజేతలుగా నిలిచారు. విజేతలంతా విశ్వవిద్యాలయానికి చేరుకొని యూనివర్శి టీ కల్చరల్ కోఆర్డినేటర్ ఆచార్య విజయ భారతి, లలిత కళల శాఖ విభాగాధిపతి డా. కె. మృత్యుంజయరావు,బృందానికి నేతృత్వం వహించిన ఆచార్య పుత్తా పద్మ, జి కాత్యాయని ఆధ్వర్యంలో వీసీ ఆచార్య చింతా సుధాకర్ ను విశ్వవిద్యాలయ లోని ఆయన ఛాంబరులో కలిశారు. యువజన జోత్సవాలలో రాణించిన తీరును ఆచార్య పద్మ వివరించారు. ఈ సందర్భంగా వీసీ విద్యార్థుల ను అభినందించారు. భవిష్యత్తులో తమ సహకారం ఉంటుందని చెప్పారు. నేతృత్వం వహించిన అధ్యా పక బృందాన్ని ప్రశంసిం చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కులసచివులు ఆచార్య వై వి వెంకట సుబ్బయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రఘునాథ రెడ్డీ , లలితకళల శాఖ విభాగాధిపతి కోట మృత్యుంజయ రావు అధ్యాపకులు సి. హెచ్ వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ



కె.వి పల్లి మేజర్ న్యూస్ కె.వి పల్లి. మండల తాసిల్దార్ నయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం ఐసిడిఎస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కె.వి పల్లి మండల తాసిల్దార్ నయాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఓటు అనేది మన హక్కు అని ఓటును తప్పకుండా వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ నయాజ్ అహ్మద్, ఎంపీడీవో, మండల విద్యా శాఖ అధికారి రెడ్డి భాషా, ఏపీఎం చంద్రకళ, అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రావణి, కె.వి పల్లి సబ్ ఇన్స్పెక్టర్ రహీముల్లా, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి టీడిపికే సాధ్యం...

## అభివృద్దిలో వెనుకబడ్డ తంబళ్లపల్లె

## టిడిపి తంబళ్లపల్లె అభ్యర్థి జయచంద్ర రెడ్డి...





ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్6: ములకలచెరువు మండలంలో శనివారం తంబళ్లపల్లి తెలుగుదేశం జనసేన బిజెపి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరపల్లి జయచంద్రారెడ్డి కోనేటివారిపల్లి పంచాయతీ పరిధిలోని ఏసువారి పల్లి, దాసెట్టివారిపల్లి, ఏడుమడకలవారిపల్లి రాయపువారిపల్లి, తంబల వారిపల్లి, సోంపల్లి గ్రామాల్లో బాబు సూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రచారం చేపట్టారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో తంబలపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో ఎంతో వెనుకబడిందని తంబళ్లపల్లి తేదేపా అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ ఆహ్వానిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్రంలో దౌర్జన్యలు, భూ దోపిడీలు అధికం అయ్యాయి అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తేదేపాను గెలిపించాలని ఆయన కోరారు, సోంపల్లి పంచాయతీలోని పలువురు వైసీపీ నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాలగిరి సిద్ధ, రాజంపేట పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రగుడి సురేష్, మాజీ జడ్పిటిసి కువైట్ శంకర్, తంబళ్లపల్లి నియోజకవర్గం బీసీ సెల్ కన్వీనర్ చెన్న కృష్ణ, ఎక్స్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కె.వి రమణ. మాజీ ఎంపిటీసీలు అడవి చెరువు రమణారెడ్డి, వెంకట సిద్దయ్య టిడిపి బూతు క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జి లు జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# శివారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఇంటింటికి అందిన జగనన్న సంక్షేమ పథకాల వల్ల మీ కుటుంబానికి మంచి జరిగితేనే ఆదరించండని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కోరారు. శనివారం గోపావరం పంచాయతీ హౌసింగ్ బోర్డు లోని ఆచార్ల కాలనీలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి,సతీమణి రమాదేవి,యువనేత రాచముల్లు రాఘవేంద్ర రెడ్డికి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, రాచమల్లు అభిమానులు స్వాగతం పలికారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఏ కష్టం రాకూడదని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చేలా సంక్షేమ పథకాలు అందించారన్నారు. మీరు మాపై చూపిస్తున్న ఆదరణ అభిమానం మరువలేనిది అన్నారు. 2024 ఎన్నికల్లో ఎంపి అవినాష్ రెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 3 వ వార్డు ఇంచార్జి శివ రెడ్డి, వార్డు మెంబర్లు12 వ వార్డు రఘునాథ్ రెడ్డి, 11 వ వార్డు.గౌస్, 13 వ వార్డు సంజయ్,శివారెడ్డి, కె.రమణాచారి,బాషా,విశ్వరూప ఆచారి, వంకటరమణ ఆచారి, సాయినాథ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కన్వీనర్ నరసింహ ఆచారి, వైయస్ఆర్సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బిషప్ సగిలి ప్రకాశం అభిషేక మహోత్సవానికి కడప నుండి బస్సులు



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: జిల్లా వాసి ప్రకాష్ సగిలి ఖమ్మం జిల్లా కథోలిక మేత్రాసన బిషప్ అభిషేక మహోత్సవానికి కడప నుండి బస్సులు బయలుదేరుతున్నాయని, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ ఆరోగ్య మాత చర్చి నందు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 9 తేదీన తెలుగు సంవత్సరాది ఉగాది రోజున ఖమ్మంలోని దివ్య కారుణ్య బృహత్ దేవాలయం కరుణగిరి ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు, ప్రధాన అభిషేక పీఠాధిపతులు కార్డినల్ పూల ఆంథోనీ ఖమ్మం, కడప అపోస్తులిక పాలన అధికారి ఉడుముల బాల, గాలి బాలి, నెల్లూరు పీఠాధిపతులు ఎండి ప్రకాశంల ఆధ్వర్యంలో సగిలి ప్రకాశం బిషప్ అభిషేక మహోత్సవం జరగనుందని తెలిపారు ఈ వేడుకలలో పాల్గొనటానికి కడప చిత్తూరు పోరుమామిళ్ల బద్వేలు తదితర ప్రాంతాల నుండి బస్సులు బయలుదేరుతాయని చెప్పారు స్థానిక రైల్వే స్టేషన్ దగ్గర గల కడప ఆరోగ్య మాత పుణ్యక్షేత్రం నుండి బయలు దేరుతుందని చెప్పారు ఆ పుణ్య క్షేత్రం డైరెక్టర్ ఫాదర్ ఎండి ప్రసాదరావు ఆధ్వర్యంలో 8వ తేదీ సాయంత్రం బస్సు బయలుదేరు తుందన్నారు సగిలి ప్రకాష్ కడప జిల్లాలో అనేక ప్రాంతాలలో పనిచేశారని, ఆయన పని చేసిన ప్రతి ప్రాంతంలోనూ ఆధ్యాత్మికం వెల్లువిరిసిందని ఆ కారణం చేత ఆయనను బిషప్‌గా చూడాలని ఎదురుచూసిన విశ్వాసులు పెద్ద సంఖ్యలో బయలుదేరనున్నారని ఆయన తెలిపారు.

# చలివేంద్రం ఏర్పాటు చేసిన సిఐ దస్తగిరి



ముద్దనూరు మేజర్ న్యూస్ స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో యస్.పి ఆదేశాల మేరకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ దస్తగిరి తెలిపారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యస్ఐ మైనుద్దీన్, ఏ యస్.ఐ శ్రీనివాసులు, మహిళ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



బద్వేలు మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎత్తి రాజుపల్లె గ్రామంలోని 30 కుటుంబాలు వైఎస్ఆర్సిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ కార్య క్రమంలో వీరంతా టిడిపిలో చేరారు ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి ఎంతోకాలంగా కంచుకోటగా ఉన్నదని దివంగత మంత్రి వీరారెడ్డి కాలంనుండి గ్రామస్థాయిలో బలమైన నాయకత్వాన్ని కలిగిన టిడిపి శ్రేణులు ఏకమవు తున్నాయని ఆమె హర్షం వ్యక్తం చేశారు. సంక్షేమ మంత్రంతో ప్రజలను మోసం చేస్తున్న వైయస్సార్సీపీ నేతలు రానున్న ఎన్నికలలో ప్రజలు వైయస్ఆర్సీపీని ఓడిస్తారని అన్నారు పొత్తుల్లో భాగంగా బిజెపి, జనసేనతో కలసి ముందుకు రావడం వలన ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలిచిన బొజ్జ రోషన్నకు సామాజికంగా అభివృద్ధిని ఆకాంక్షించే అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని అన్నారు. కూటమి అభ్యర్థి విజయంపై ప్రతిపక్షాలే ఉన్నాయి అధికార వైసిపి చేస్తున్న అసత్య ప్రచారాలను మొత్తం అందంగా తిప్పికొడదామని స్థానిక నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కలిసి రానున్న ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. దేశంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబు కలసి పని చేయడం వల్ల రాష్ట్ర, దేశ అభివృద్ధి దోహదపడు తుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రూరల్ అధ్య క్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి సీనియర్ పార్టీ నాయకులు సింగరయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.